Aum Sri Sai Ram

# Sri Sathya Sai Seva Organisations

ANDHRA PRADESH

Er.S.G.Chalam, B.E.,
State President

Geetanjali, 50-50-24/C
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

సర్క్యులర్ నెం-27/ఎస్.పి/ఎపి

తేది: 11.04.2021

## కోవిడ్-19 రెండవ దశ అఖిల భారత అధ్యక్షుల సూచనలు

సాయి సోదర సోదరీమణులందరికీ సాయిరాం!

మనందరికి తెలుసు కోవిడ్-19 మహమ్మారి రెండవ పర్యాయం అత్యంత ప్రమాదకరంగా దేశ వ్యాప్తంగా తన ఉనికిని పునరుద్దరిస్తోంది. ఈ తరుణంలో మనందరం చాల అప్రమత్తంగా ఉండడం ఎంతైనా అవసరం. సేవాదళ్ సభ్యులు, భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 9 న జరిగిన రాష్ట్ర అధ్యక్షుల సమావేశంలో, అఖిల భారత అధ్యక్ష్యులు ఈ క్రింది సూచనలు చేయడం జరిగినది.

1. అన్ని మెడికల్ సేవలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లు, మొబైల్ ఆసుపత్రి సేవలు వచ్చే 45 రోజుల సమయం అనగా మే నెలాఖరు వరకు చేపట్టవద్దు.

2. ఆర్.వి.టి.సి శిక్షణా తరగతులు నిలిపివేయవలెను. ఆన్‌లైన్ ద్వారా శిక్షణ కొనసాగించవచ్చును.

3. ప్రస్తుతం పరిస్థితులలో కోవిడ్ మహమ్మారి వ్యాప్తి తీసుకోనవలసిన జాగ్రత్తలు గురించి పెద్ద ఎత్తున సంస్థలో, భక్తులలో, ప్రజలలో ఆన్‌లైన్ మీటింగులలో, వాట్సాప్ గ్రూపులలో అవగాహన కలిగించడం మన ముఖ్య కర్తవ్యం. అదేవిధంగా సంభందిత పోస్టర్లను అన్ని బహిరంగ ప్రదేశాలు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో అతికించవలెను.
   **ముఖ్యంగా SMS (అనగా S-శానిటైజర్ M-మాస్క్ S-సామాజిక దూరం)**ను అందరూ తప్పనిసరిగ పాంటించే విధంగా అవగాహన కల్పించాలి. **ఈ సేవను ప్రాణాల్ని కాపాడే సేవగా భావించి అందరూ సామాజిక మాధ్యమం ద్వారా ఈ సేవలో పాల్గోనాలి.**

4. ఎక్కువ మంది భక్తులకు ఉపయోగపడే విధంగా ప్రివింటివ్ హెల్త్ కేర్ మరియు పరిశుభ్రతపై ఆన్‌లైన్‌లో శిక్షణ/అవగాహన తరగతులు నిర్వహించవలెను.

సమస్త లోకా: సుఖినోభవంతు

సదా సాయిసేవలో

(ఎస్.జి.చలం)